కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 11 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 283 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

### రామనామ స్మరణలతో
## మారు మోగిన భద్రాద్రి

వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం



2

### ప్రేమ జంట బలవన్మరణం



**సంగారెడ్డి జనవరి 10 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ గ్రామానికి చెందిన వంజరి ఉదయ్ మంగలి రోహిత గురువారం ఇంటి నుండి వెళ్లిపోయిన ప్రేమ జంట మునిపల్లి మండలం భూసిరెడ్డిపల్లి గ్రామ శివారులో..మిగతా 2లో

### పరధ్యానం కలెక్టర్లపై...
# వేటు తప్పదు

**పంటలు వేయకున్నా, సాగుయోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా**

- ఈనెల 26 నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ప్రారంభం
- ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలి
- రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానం అమలు
- ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లే
- అనర్హులకు పథకాలు అంద కుండా చూడాలి
- గ్రామ సభల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ ఆదేశాలు



ఈనెల 26 తరువాత ఆకస్మిక పర్యటనలు ప్రారంభిస్తా

**హైదరాబాద్ జనవరి 10(నిఘా న్యూస్):** ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని, అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్ధేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో ..మిగతా 2లో



### ఔటర్ రింగ్‌రోడ్ అవతలకు...
## కాలుష్య కారక వాహనాలు

స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జనవరి 10 (నిఘా న్యూస్)::** హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం, కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనాలను ..మిగతా 2లో



### బ్రాండ్ ఏపీకి
## మళ్లీ మహర్దశ

గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ
రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు
నిర్మాణ రంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు

**గుంటూరు జనవరి 10 (నిఘా న్యూస్):** గత పాలకులు అన్ని రంగాలనూ రాష్ట్రాన్ని పతనావస్థకు తీసుకొచ్చారని, సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం ..మిగతా 2లో

### మెట్రోతో మారనున్న...
## హైదరాబాద్ ముఖచిత్రం

ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు మెట్రో సౌకర్యం
నగర ఉత్తర, దక్షిణ వైపు మెట్రో విస్తరణకు సీఎం ప్రణాళిక
డిపిఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశం

2

## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య



**తిరుపతి జనవరి 10 (నిఘా న్యూస్):** బి.సిల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకలమ్మ శుక్రవారం తిరుపతిలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు ..మిగతా 2లో

## అధికారికంగా కొమరం భీమ్ జయంతి వర్ధంతులు

ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించేందుకు కృషి

- ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన
- ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు
- ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సీఎం నిర్ణయం



**హైదరాబాద్ జనవరి 10 (నిఘా న్యూస్):** ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్ధిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక ..మిగతా 2లో



### రియల్ అభివృద్ధికి
## నిబంధనల సడలింపు

రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

**విజయవాడ జనవరి 10 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులను సులభతరం చేస్తూ జీవోలు జారీ చేశామని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సరళమైన నిబంధనలు రూపొందించామని తెలిపారు. లే అవుట్‌లలో రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించామన్నారు. 15 మీటర్లలోపు భవనాలు నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా లైసెన్సెడ్ సర్వేయర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే ..మిగతా 2లో

## తిరుమలకు పోటెత్తిన వీఐపీలు

శోభాయమానంగా పుష్పాలంకరణ
స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



**తిరుమల జనవరి 10 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను తితిదే ప్రారంభించింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయంతోపాటు తిరుమల అంతటా 14 టన్నుల పుష్పాలు, 1.5 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో తోరణాలు, పుష్ప అలంకరణను తితిదే ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసింది. ఆలయ సమీపంలోని వైకుంఠంలో మహాలక్ష్మి, విష్ణు అవతారాలతో ఏర్పాటు చేసిన నమూనా భక్తులను ఆకట్టుకుంటోంది. పలు రకాల పుష్పాలు, పండ్లతో ఏర్పాటు చేసిన వైకుంఠం నమూనా భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. తిరుమలలో ఇలా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణతో పాటు పూల మరిమళం భక్తులను ఆకట్టుకుంటోంది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇకపోతే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారు స్వర్ణరథంపై మాడవీధుల్లో ఊరేగారు. గోవిందనామ స్మరణలు మార్మోగాయి. భక్తులు స్వామి రథాన్ని తిలకించి పులకించి పోయారు. స్వామిని చూసేందుకు భక్తులు ..మిగతా 2లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు విడుదల

**న్యూఢిల్లీ జనవరి 10(నిఘా న్యూస్):** దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ. 1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ. 3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

### భక్తులందరికీ బేషరతుగా
## క్షమాపణలు: టీటీడీ చైర్మన్

తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు



2

### తెలుగు రాష్ట్రాలలో ఘనంగా
## వైకుంఠద్వార దర్శనం

వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం
యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వార దర్శనం



2

## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలి

మొదటి పేజీ తరువాయి...

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకలమ్మ, జాతీయ నాయకులు జబ్బల శ్రీనివాసులు షణ్ముగం, మధు, ఆదిశేషులు, జగన్నాథం మల్లేష్ తిరుపతి అధ్యక్షులు అమర్నాథ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు,బీసీలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలకు 24 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తిరిగి స్థానిక సంస్థల్లో 34 శాతానికి పెంచి ఎన్నికలు నిర్వహిస్తామను అని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించి బీసీలు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞులుగా ఉంటాం.పాతబడి శిథిలావస్థకు చేరిన బీసీ లకు 37 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించడం, ప్రతి జిల్లాకు కొత్త భవనాలు నిర్మించేందుకు హామీ ఇవ్వడం జరిగింది.కేంద్రంలో బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలి.పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ బి.సి. సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్ళి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొనిరావాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బి.సిల పక్షాన నిలబడి బి.సి బిల్లు పెట్టిస్తే చరిత్రలో నిలుస్తారని అభిప్రాయ పడ్డారు. కేంద్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనిసంక్షేమ సంఘం డిమాండ్ చేసింది.తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా అన్ని రాష్ట్రాలలో ఫీజు రియంబర్స్ మెంట్, పథకాలు ప్రతి ఒక్కరికిస్కాలర్ షిప్ మంజూరు చేయుట,హాస్టల్ లో మంజూరు చేయుట, గురుకులాల మంజూరు, బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం.లాంటి స్కీములు దేశమంతటా అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యేకంగా కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సిలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి యాక్టు ను తీసుకరావాలి.రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెటులో 20వేల కోట్లు కేటాయించాలి. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లు 20 నుంచి 40 శాతంకు పెంచాలని కోరారు.

## రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి

**భద్రాచలం జనవరి 10(నిఘా న్యూస్):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేదపండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తులతో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు.బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు.వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ,చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఎ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు,ఎఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు.వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్తరామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహశిల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠ రాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్,నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు,భాజా భజంత్రీలు,వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమలకు పోటెత్తిన విఐపిలు

మొదటి పేజీ తరువాయి...

పోటీపడ్డారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల దివ్యక్షేత్రం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది. రాజకీయ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ వేంకటేశ్వరస్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం తెల్లవారుజాము నుంచే ప్రారంభం కాగా ముందుగా వీఐపీలకు దర్శనం కల్పించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి టోకెన్లు గల భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకుటుంబ సభ్యులు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపిచంద్, ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.

# పరధ్యానం కలెక్టర్లపై వేటు తప్పదు

మొదటి పేజీ తరువాయి...

పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని ప్రకటించారు. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా వేయకపోయినా, సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. మీ పని తీరును మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ, రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే, ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం. ఈ వివరాలను ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకాలతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## మెట్రోతో మారనున్న హైదరాబాద్ ముఖచిత్రం

**హైదరాబాద్ జనవరి 10 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస- శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

### భక్తులందరికీ బేషరతుగా
## క్షమాపణలు: టీటీడీ చైర్మన్

**తిరుపతి జనవరి 10 (నిఘా న్యూస్):** తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటనపై భక్తులందరికీ బేషరతుగా క్షమాపణలు చెబుతున్నానని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. అలాగే తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశామని, శనివారం వారి ఇళ్లకు వెళ్లి అందజేస్తామని తెలిపారు. తొక్కిసలాట ఘటనపై తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు అత్యవసర సమావేశం నిర్వహించారు. తిరుపతి ఘటనలో మృతుల కుటుంబాలకు పరిహారం, వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ ప్రక్రియపై సమీక్షించారు. దర్శన విధానాలపైన కూడా టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో భేటీ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ నాయుడు మాట్లాడారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తామని వెల్లడించారు. ఘటనపై ఇప్పటికే న్యాయవిచారణకు సీఎం ఆదేశించారని తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై న్యాయ విచారణ త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. తొక్కిసలాట వంటి ఘటనలు ముమ్మందు జరగకుండా చూస్తామని టీటీడీ ఛైర్మన్ అన్నారు. చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని అవి మా దృష్టికి వచ్చాయని, ఘటనకు సంబంధించి ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. తొక్కిసలాట ఘటనపై క్షమాపణ చెప్పడంలో తప్పులేదని కానీ క్షమాపణ చెప్పినంత మాత్రాన బతికిరారు కదా అని అన్నారు. ఎవరో ఏదో మాట్లాడినంత మాత్రాన స్పందించాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. తప్పిదం జరిగింది, అది ఎలా జరిగిందో విచారణ చేయిస్తామని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ముందు నిర్వహించిన ప్రెస్‌మీట్ అయిన తర్వాత బీఆర్ నాయుడు మరోసారి బోర్డు సభ్యులతో కలిసి మీడియా ముందుకు వచ్చి భక్తులకు క్షమాపణలు తెలిపారు. తిరుపతి ఘటనలో మృతుల కుటుంబాలకు టీటీడీ బోర్డు సభ్యులు వ్యక్తిగతంగా ఆర్థిక సాయం ప్రకటించారు. టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల చెరో రూ.10 లక్షల ఆర్థికసాయం ప్రకటించగా ఎం.ఎస్.రాజు రూ.3 లక్షల ఆర్థిక సాయం ఇవ్వడానికి ముందుకొచ్చారు.

### తెలుగు రాష్ట్రాలలో ఘనంగా
## వైకుంఠద్వార దర్శనం

**హైదరాబాద్ జనవరి10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలివస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## రియల్ అభివృద్ధికి నిబంధనల సడలింపు

మొదటి పేజీ తరువాయి...

పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నామని, ప్రాపర్టీ షోలో నిర్వహణ ద్వారా కొనుగోలుదారులకు అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో సమావేశం అవుతానని, ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కాగా భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి నిబంధనలను సులభతరం చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లేఅవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకువచ్చామని అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ చేశామని అన్నారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశామని చెప్పారు. 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లు తొలగిస్తూ జీవో జారీ చేశామని తెలిపారు.

# బ్రాండ్ ఏపీకి మళ్లీ మహర్దశ

మొదటి పేజీ తరువాయి...

స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు.భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత, 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రేమ జంట బలవన్మరణం

మొదటి పేజీ తరువాయి...

హరిత రీస్టార్ట్‌లో రూమ్ అద్దెకు తీసుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు సాయంత్రం హరిత రిసార్ట్‌లో యజమాని పరిశీలించగా యువ జంట ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. పండగపూట గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రేమ జంట చనిపోవడానికి మంగలి రోహిత తండ్రి దుర్గయ్య కారణమని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఇదివరకే పంచాయితీ పెట్టి కులాలు వేరే వేరు కావడంతో ఉదయ్ ఫ్యామిలీ ఏకాభిప్రాయానికి వచ్చారు.పెళ్లి చేద్దామని ఒప్పుకున్నారు కానీ మంగలి దుర్గయ్య ఏకాభిప్రాయానికి రాలేదు. యువ జంట వెళ్లిపోవడం గమనించి వారిని వెంబడించడం జరిగింది. యువ జంట భయాందోళన గురై హరిత రీస్టార్ట్ లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు.

## అధికారికంగా కొమరం భీమ్ జయంతి వర్ధంతులు

మొదటి పేజీ తరువాయి...

సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదీవాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లా డుతూ తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా, ఆదివాసీ లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూ రుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి స్పెషల్ డ్రైవ్‌గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### ఔటర్ రింగ్‌రోడ్ అవతలకు...
## కాలుష్య కారక వాహనాలు

మొదటి పేజీ తరువాయి...

అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు., తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఉప్పల్ లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వైకుంఠ ఏకాదశి పూజలు



**చిలుకానగర్, జనవరి 10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బీరప్ప గడ్డ శ్రీ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఉప్పల్ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం, ఉప్పల్ శ్రీరామ కాలనీలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయాలలో శుక్రవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముష్యం శ్రీనివాస్, ఎదుల్ల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాచుపల్లి నిరంజన్, జెట్టా కిషోర్, శ్రీనివాసరెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో కార్పొరేటర్ దంపతుల పూజలు



**ఉప్పల్, జనవరి 10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ శ్రీరామ కాలనీలోని శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు మోత్కూరి రాఘవదాస్ శర్మ మోత్కూరి కృష్ణ శర్మ, మోత్కూరి ప్రసాద్ మోత్కూరి హరీష్ విజయేంద్ర, మోత్కూరి అక్షయ్ శర్మ ,నెల్లూరి మల్లికార్జున్ శర్మ, బల్వంత్ రెడ్డి, మెనంపల్లి మురళి గౌడ్ రాఘవేందర్
పాల్గొన్నారు.

## రామంతపూర్ లో మైనంపల్లి జన్మదిన వేడుకలు



**రామంతాపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** రామంతపూర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం మోహన్ రెడ్డి, రాష్ట్ర యూత్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ పూజురి పావని రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, తవిడి బోయిన గిరిబాబు,మోహన్ రెడ్డి,రాఘవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కోటేశ్, షర్ఫుద్దీన్, బిక్షపతి చారి తదితరులు హాజరై మైనంపల్లి హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైనంపల్లి ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడుతూ పరిష్కారం కోసం కృషి చేస్తున్న, పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న ఆయనకు పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఆలయ కమిటీని సత్కరించిన జలీల్ పాషా



**రామంతపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో నూతన కమిటీ చైర్మన్, ధర్మకర్తలను శుక్రవారం ఆలయంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ.జలీల్ పాషా ఘనంగా సత్కరించారు. దేవాలయ ట్రస్టీ చైర్మెన్ నర్సింహా రెడ్డి, ఆలయ ధర్మకర్తలు గూడామణి విజయ్ భాస్కర్ గంగ పుత్ర, ముత్యాల బాబు బులెట్ అశోక్, పూస సత్యనారాయణ, అంబికను జలీల్ పాషా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లపు శ్రీకాంత్ యాదవ్ యాదిరెడ్డి, జంగారెడ్డి, భాస్కర్, రబ్బాని, రఫిక్ బాయ్, అంజయ్య చెంచుల్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని. పేద ప్రజల ఆరోగ్యం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని బాల్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిరెడ్డి,జిల్లా నాయకులు రాజిరెడ్డి,ఎల్లా గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ యూత్ అధ్యక్షుడు నరేష్, ప్రశాంత్, బాల్ రెడ్డీ,కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భాను రెడ్డి, రమేష్ కొండయ్య,సీనియర్ నాయకులు రాజు రెడ్డి శ్రీధర్, దేవిరెడ్డి, దీటి నర్సింలు, షాదుల్ పాప,మల్లేష్, దశరథ్ మహేందర్ నవీన్, అంజనేయులు, నవీన్ గౌడ్, కొండయ్య, శ్రీనివాస్ బాలెళ్ళు ,పోచయ్య,శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేటలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు





**ఘట్ కేసర్, జనవరి 10 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట గ్రామంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవలు ఘనంగా జరిగాయి. విషతల్పం మీద శయనించే విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠనికి తరలివెళ్లిన ముక్కోటి దేవతలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భం వైకుంఠ ఏకాదశి పరమ పవిత్రమైన రోజు. ఈరోజు ఉత్తర ద్వారా నుంచి స్వామిని దర్శించుకుంటే జన్మ జన్మల పాపాలు తొలగిపోయి, పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని, ప్రతిదీ ముక్కోటి ఏకాదశి రోజు విష్ణువును దర్శనము తరువాత పూజచేసి, ఉపవాసము ఉంటే, అఖండ ఐశ్వర్యము సిద్ధిస్తుందంటారు. శుక్రవారం నాడు భక్తులు ఈ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ మహా విష్ణువు గరుడ వాహనారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సరి సమానమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే పాలకాడలి నుంచి అమృతము పుట్టిందంటారు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజు ఉపదేశించాడని కూడా భక్తుల విశ్వాసం. ముక్కోటి నాడు విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజ చేసిన వారికి పుణ్యఫలముతో పాటు కార్యసిద్ధి కలుగుతుందని వైకుంఠ ఏకాదశి రోజున నిష్ట నియమాలతో వ్రతమాచరించే వారికి మరో జన్మంటూ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. దీంతో ఘట్కేసర్ మండల ప్రజలందరూ ఉదయాన్నే ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్న. ఇందులో భాగంగా రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## పండుగలు అంటే.. సామాజిక బాధ్యతలను గుర్తుచేసేవి

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**జూపాడుబంగ్లా, జనవరి 10 (నిఘా న్యూస్):** సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డా. మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్, సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయంలో చేప పిల్లలు వదిలిన ఎంపీ బైరెడ్డి శబరి



శ్రీశైలం బ్యాక్ వాటర్ లో చేప పిల్లలు వదులుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**శ్రీశైలం, జనవరి 10 (నిఘా న్యూస్):** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో శుక్రవారం పగిద్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం జలాశయంలో శుక్రవారం చేపపిల్లల సీడ్ ను వదిలారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని. టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి నూతన పథకాలు ప్రవేశపెడుతూ వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మన్ బియస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ జలవనరుల సమర్ధ వినియోగంతో పాటు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసర్ శ్యామల, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంధ్యారాణి, పగిడాల ఎంపీడీవో సుమిత్రమ్మ నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు. మత్స్య సంపద పెంపొందించడం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులతో కూడిన మార్పులు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా మత్స్యశాఖ చర్యలు చేపడుతున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు దుప్పట్లు పంపిణీ



**అంబర్ పేట్, జనవరి 10 (నిఘా న్యూస్):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో శ్రీ వీర అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆచార్య ఆత్రేయ ఆధ్వర్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ బీసీ విద్యార్థి విభాగం నాయకుడు గంగపుత్ర రాజశేఖర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్ప స్వాములకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుని వేడుకున్నానని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందని, తెలంగాణలో గల 55 శాతం బీసీ జనాభాకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చకుండా రేవంత్ సర్కార్ నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప దర్శనానికి వెళ్లే అయ్యప్ప స్వాములకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సాయి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నందమూరి రామకృష్ణ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు శీను తదితరులు పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 10 (నిఘా న్యూస్):*

## వైకుంఠ ఏకాదశి వేడుకలలో కార్పొరేటర్ దంపతులు



**అంబర్ పేట, జనవరి 10 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ సిపిఎల్ లోవైకుంఠ ఏకాదశి వేడుకలనుని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో అంబర్ పెట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ దంపతులను వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి వారిని ఘనంగా సన్మానించారు. అందరి ఇంట సిరిసంపదలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామ్ రెడ్డి, గోపాల్,పార్టీ నాయకులు సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్సీ



**రామంతపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని బీజేపీ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఐలేష్ యాదవ్, రమేష్, రాజు, శివ,ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,పేద ప్రజల ఆరోగ్యం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని బాల్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిరెడ్డి,జిల్లా నాయకులు రాజిరెడ్డి,ఎల్లా గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు నరేష్, ప్రశాంత్, బాల్ రెడ్డీ, కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భాను రెడ్డి, రమేష్, కొండయ్య, సీనియర్ నాయకులు రాజు రెడ్డి శ్రీధర్, దేవిరెడ్డి, దీటి నర్సింలు, షాదుల్ పాప,మల్లేష్, దశరథ్, మహేందర్,నవీన్, అంజనేయులు, నవీన్ గౌడ్, కొండయ్య, శ్రీనివాస్ బాలెళ్ళు ,పోచయ్య,శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**పహాడీషరీఫ్, జనవరి 10 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఆపత్కాలంలో ఎంతగానో ఉపయోగపడుతుందని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. జల్పల్లికి చెందిన ఖలీమోద్దీన్, శ్రీరామ కాలనీ చెందిన బాలస్వామి ఇరువురు అనారోగ్య బారిన పడ్డారు. ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నారు. ఆర్థికంగా లేక పోవడంతో వారు కౌన్సిలర్లు షేక్ అఫ్జల్, పల్లపు శంకర్, బీఆర్ఎస్ నాయకుడు యంజాల జనార్ధన్ లను సంప్రదించారు. వారు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తు చేయించారు. వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ ఖలీమోద్దీన్ కు రూ.18వేలు, బాలస్వామికి 21,500 ల చెక్కును ఎమ్మెల్యే సబితా రెడ్డి చేతుల మీదుగా వారు అందజేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగ పడుతుందని పేద ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బోడుప్పల్ బిజెపి అధ్యక్షులుగా తలారి రవి

### అభినందించిన ఏనుగు లక్ష్మయ్య దాసరి మహేష్



**బోడుప్పల్, జనవరి 10 (నిఘా న్యూస్):** బోడుప్పల్ వెస్ట్ జోన్ బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికైన తలారి రవి యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల లక్ష్మయ్య, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్ రెడ్డి, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి ఎర్రుల మహేష్, బోడుప్పల్ బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి దాసరి మహేష్ యాదవ్, బోడుప్పల్ బీజేవైఎం ఉపాధ్యక్షులు సాయి యాదవ్, వేణు గోపాల్, శ్రీనివాస్ రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాల కలయికే సంక్రాంతి



**పహాడీషరీఫ్, జనవరి 10 (నిఘా న్యూస్):** సంస్కృతీ సాంప్రదాయాల కలయికే సంక్రాంతి పండుగని భవిష్య స్కూల్ కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలోని భవిష్య స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, భోగి మంటలు వేసి, గొబ్బిల్లు ముగ్గులు వేశారు. ఈనెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ఉండటంతో ముందస్తుగా పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిల్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి



**తుక్కుగూడ, జనవరి 10 (నిఘా న్యూస్):** మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత గౌడ్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ 9వ వార్డులో సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ హేమలత గౌడ్ మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శివకుమార్ గౌడ్, జపాల భావన సుధాకర్,గిరిగె దేవేందర్, నాగిళ్ళ శేఖర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నరసింహ స్వామికి పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



**తూప్రాన్, జనవరి 10 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తూప్రాన్ పట్టణంలోని అతి ప్రాచీనమైన మహిమాహితుడైన శ్రీ కూర్మ నరసింహస్వామి వారి దేవస్థానం శ్రీ రామాలయ దేవాలయల్లో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు మామిండ్ల జ్యోతి ముదిరాజ్ ప్రత్యేక పూజను వేద పండితులచే నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# రాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్



**ముస్తాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):** ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గ్రామంలో ఎంఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగ అన్న కొడుకు కానాపురం రాజు మాదిగ గత కొన్ని సంవత్సరాల నుండి ముంబైలో మేస్త్రి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల బిల్డింగ్ పని చేస్తుండగా ప్రమాదవ శాత్తు బిల్డింగ్ పై నుండి జారీపడి మరణించడం జరిగింది. విషయం తెలిసి మృతుడు రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ,అలాగే వీరితో పాటు ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ కో.కన్వీనర్స్ సావనపెల్లి రాకేష్ మాదిగ, దొబ్బల ఆనంద్ మాదిగ, చందుర్తి మండల కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఏటా రెండు కోట్ల.. ఉద్యోగ హామీని తుంగలో తొక్కిన కేంద్రం

- ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి
- ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**శ్రీకాకుళం, జనవరి 10 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 6,7,8,9 తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం సిపిఐ ఆఫీస్ క్రాంతి భవన్ లో శుక్రవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కారని, నిరుద్యోగులకు తీవ్ర మోసం చేశారని అన్నారు. దేశంలో 4,28,278 మంది మహిళల పైన,1,49,404 చిన్నపిల్లల పైన దాడులు,హత్యాచారాలు జరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వాటిని నిలువరించే పరిస్థితి లేదని అన్నారు. ఉత్తరాంధ్రకు జీవనాధారంగా ఉన్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం, కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వత్తాసు పలకడం ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. వెనకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలని కోరారు. అనేక అంశాలపై శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటానికి నాంది పలుకుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ,ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.నాగభూషణం,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.హెచ్.రవి, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్,వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

### తెలంగాణ ఇంటర్ బోర్డు సంయుక్త కార్యదర్శి డా.జ్యోష్ణ రాణి



**అంబర్ పేట, జనవరి 10 (నిఘా న్యూస్):** విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడి లేకుండా ఉత్తిత శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సంయుక్త కార్యదర్శి డాక్టర్ జోష్ణ రాణి తెలిపారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో ఆమె ప్రత్యేక అధికారి హోదాలో కళాశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బంగారు భవిష్యత్తుకు విద్య ప్రధాన ఆయుధంగా భావించి కష్టపడి చదువుకోవాలని విద్యార్థులను కోరారు. పరీక్ష సమయంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి లేకుండా చూడవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉందని ఆమె చెప్పారు. టెలి మానస్, హెల్ప్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్ష రాసే విధంగా యాక్షన్ ప్లాన్ ను అధ్యాపకులు తయారు చేసుకోవాలన్నారు. ఆర్థిక పరిస్థితులు వివిధ కారణాలవల్ల కళాశాలకు రెగ్యులర్ రాని విద్యార్థులకు చదువు వల్ల కలిగే ప్రయోజనాలు వివరించి వారికి ఇంపార్టెంట్ నోట్స్ ఇచ్చి పరీక్షల్లో పాస్ అయ్యేవిధంగా అధ్యాపకులు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఎంసెట్ జాతీయ నీట్, ఐఐటి లాంటి పరీక్ష అవగాహన కల్పించి ఎంట్రన్స్ పరీక్షల్లో మన విద్యార్థులు పాల్గొనే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని ఆమె కోరారు. డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. కళాశాల పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో కళాశాల పేద విద్యార్థులు కావలసిన వనరులను సమకూర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి, అధ్యాపకులు శ్రీనివాసరావు, గీతా బాయి, వి.ప్రసాద్ రావు, రామ్మోహన్, నర్సిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్.బి.లక్ష్మయ్య, లైబ్రేరియన్ సురేష్, బాలమణి రజని, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

# యువతలో దేశ భక్తిని పెంపొందించాలి

- మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాలచారి
- గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి, గణతంత్ర వేడుకలు
- కళాకారులు గురువులకు వరల్డ్ రికార్డ్స్ అందజేత



**హైదరాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):** నేటి యువత దేశ భక్తిని పెంపొందించు కోవాలని మాజీ మంత్రి డా.సముద్రాల వేణుగోపాలచారి పిలుపునిచ్చారు. సంక్రాంతి, గణ తంత్ర దినోత్సవ వేడుకలను గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కెవి.రమణారావు ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సముద్రాల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వేణుగోపాలచారి మాట్లాడుతూ పిల్లలకు సాంప్రదాయ కళల శిక్షణ ఇస్తున్న గురువులు, కళాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి వేదికలను అందిస్తున్న ఏబీసీ ఫౌండేషన్, గ్లోబల్ ఈవెంట్స్, భారత్ ఆర్ట్స్, జై జవాన్ జై కిసాన్, జై కళాకార్ సంస్థల అధినేత లయన్ కెవి.రమణారావు సేవలను కొనియాడారు. ప్రఖ్యాత నాట్య గురువులైన 12మందినీ చకిలం సుధాకర్, డా.పద్మిని నాగులపల్లి, మానస్, డా.నాగుల సత్యంగౌడ్, శ్రీదేవి, లయన్ కెవి రమణారావు తదితరులతో కలిసి సత్కరించి భారత వరల్డ్ రికార్డ్స్, కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అతిథులు తిప్పరాజు సంపత్, వాడ్లూరి విజయ్ కుమార్, సత్యం గౌడ్, మర్రి నవ్య రావు, బేబీ శ్రీదేవి, కే.పద్మావతి, డింపుల్ శీర్కే కాసపాగు, రాజు సన్నీ, సంగీత, నాట్య గురువులు కొండపల్లి నవ్య, పోలోజు సత్యం, కుంభం అనిత, హర్షిణి, తమ్మినేని అనూష, కావూరి నాగజ్యోతి, మనబంజన జనజీ, కే.జోసెఫిన్ పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేణుగోపాల స్వామి పూజలు



**శ్రీకాకుళం, జనవరి 10 (నిఘా న్యూస్):** సంతబొమ్మాళి మండలం చొక్కారవాని పేట గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా రుక్మిణి రాధా సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మేల్కొల్పులు, ఆలయ అర్చకులు గణపతి స్వామి విగ్నేశ్వర పూజ కలిసి పూజ వచ్చిన భక్తులకు అభిషేకాలం వంటి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో తిరువీధులు స్వామి వారిని ఊరేగింపు చేసారు. అనంతరం జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపారు. రుత్వికులచే గాయత్రి యజ్ఞం రామారావు, బాలరాజు దంపతులచే పూర్ణాహుతి కార్యక్రమం జరిపారు. సత్సంగత్వం కార్యక్రమం జరిగింది. ఉపన్యాసకులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి విశిష్టతను మహాభారతం, రామాయణము, భగవద్గీత మొదలగు పురాణాలు సారాంశాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన విలక్షణనంద స్వామి (ఆడ్ల తేజ రావు), గోపాల్ వెంకటరమణారెడ్డి, నరసింహస్వామి. బాడాన శేఖర్,కొమర అప్పల స్వామి బాబు ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపిటిసి సూరాడ రాజారావు అధ్యక్ష వహించారు. మధ్యాహ్నానికి అన్న సమారాధ జరిగింది. లక్ష్మీనరసింహ కోలాటం మరువాడ, చక్రవానిపేట గ్రామస్తులు నిర్వహించారు. గోవింద నామాలు, భజన కాలక్షేపం. రట్టి పెరుమల్లి. ఆనంద్,వేలిమయ్య బాబు, సూరార చిన్నయ్య బాబు, సూరాడ ప్రసాద్ రావు, మల్లేశ్వరరావు అంబటి నాగార్జున,సూరాడు సాయి,వల్లెవలస మనబడి అసోసియేషన్ రెడ్డి సూరిబాబు బృందం వారిచే కోలాటం పిల్లలకి నోట్స్ లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. మేల్కొల్పులు ఎక్విప్మెంట్ ను తారలక్ష్మీ ఉగాది దంపతులు బహుకరించారు.

# భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**రామంతపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్(ఎస్ పి డి) 15 లక్షలతో యూజీడీ పైప్ లైన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యవసరమైన చోట స్పెషల్ డెవలప్మెంట్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం సంబంధిత అధికారులను కలిసి అవసరమైన నిధులు తీసుకువస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు, సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, కొండ కృష్ణమూర్తి, పర్యవేద వెంకట్రావు, కల్మకల్ల లింగం, దర్శనాల సుధాకర్, పడిగం నాగేష్, రాంబ్రహ్మం, శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దండు సంతోష్, ఉపాధ్యక్షులు పాశం బాలరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మస్ భాష తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్ డివిజన్ డివిజన్ పరిధి ఆర్ కె హెచ్ కాలనీలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సుదర్శన్, సెక్రటరీ శ్రీనివాస రావు, శంకర్ రావు, రాధ భాయి,అలివేలు తదితరులు ఉన్నారు.

*-మల్కాజిగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):*

# తూప్రాన్ ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు



**తూప్రాన్, జనవరి 10 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పాఠశాల ఆవరణలో ముగ్గుల వేశారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిని భవ్యశ్రీ, శ్రీవర్ష, మైథిలి, మనస్విని లు తీసుకోగా రెండవ బహుమతి హిమవర్షిణి, సాయిసుష్మిత, భవాని, నైనిక లు బహుమతులు తీసుకున్నారు. ఉపాధ్యాయులు అమరవాణి, జ్యోతి రజిత, దుర్గ, వనిత, పద్మ, నుశ్రత్,అరుణ, నరేష్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనుల పూర్తికి నిధులు మంజూరు చేయండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జనవరి 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని పది డివిజన్లలో పెండింగ్ పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. డివిజన్లో పెండింగ్లో ఉన్న పనుల వివరాలను కమిషనర్ కు ఎమ్మెల్యే వివరించారు. సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యేకు హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి, ప్రభుదాస్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# డిగ్రీ కళాశాలలో సంక్రాంతి రంగోలీ పోటీలు





**ఉప్పల్, జనవరి 10 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 28వ జాతీయ యువజన దినోత్సవంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా. కె.విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన సిహెచ్ యమున (బికాం), జి.కళ్యాణి (బిఏ), టి.నవ్యశ్రీ (బిఎస్సీ) లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, మహిళాసాధి కారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్.రాజశ్రీ, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, డా.యమున, డా. వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్ర సాగర్, పి.ధనలక్ష్మి, డా.ఎల్ చంద్రకళ, పి.వెంకటేశ్వర్లు, కె.శ్రీదేవి, మమత తదితరులు పాల్గొన్నారు.

### సూర్యదేవుని కళ్యాణ మహోత్సవానికి విరాళం



**అనపర్తి, జనవరి 10 (నిఘా న్యూస్):** పెదపూడి మండలం గొల్లల మామిడాడలో సూర్య దేవుని కళ్యాణామ హోత్సవానికి మొదటిగా 18 వేల రూపాయలు చందా ఇచ్చారు. మాఘమాసం భీష్మఏకాదశి రోజునజరిగే ఉషా పద్మిని ఛాయా సౌంజ్ఞసమేత సూర్యనారాయణ మూర్తి కళ్యాణ మహోత్సవానికిమొదటిగా 18 వేల రూపాయల చందాను ద్వారంపూడి వెంకటరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

# సంపర గ్రామ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన ఎమ్మెల్యే



**పెదపూడి, జనవరి 10 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం సంపర గ్రామంలో గత 5 సంవత్సరాలుగా సంపర నుండి గొల్లల మామిడాడ వెళ్లే రోడ్డు నరకప్రాయంగా ఉండేది. గత వైయస్సార్ పాలకులు గుప్పెడు మట్టి వెయ్యలేకపోయారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఎన్డీఏ గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషితో రోడ్డు మరమ్మత్తుల కోసం 38 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం ఈ రోడ్డు పని చక చక జరగడంతో చింతపల్లి మీదుగా సంపర కాండ్రేగుల వేలంగి మీదుగా కాకినాడ వెళ్లే వాహనదారులకు ప్రయాణం సులభతరమైంది దాంతో అక్కడి ప్రజలు జయహో రామకృష్ణారెడ్డి అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తాం

### డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద రావు



**పెదపూడి, జనవరి 10 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గండ్రేడు నుంచి కైకవోలు వచ్చేవంట కాలవలో డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాదరావు ఆధ్వర్యంలో పేరుకు పోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్నానని, ఆయనఆదేశాలు అనుసరించి ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నీరు అందించాలి అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మమ్మల్ని ఆదేశించడం జరిగిందని, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆదేశించారు. దానికి అనుగుణంగా నీటి సంఘం అధ్యక్షుడిగా నేను, నా కింద పన్నెండుమంది టిసీలు ఉన్నారని, అంతా కలిసి ప్రతి ఎకరానికి రబీ సీజన్లో ఎండిపోకుండా నీరు అందించి మంచి పుష్కలమైన పంటలు పండించాలనే ఉద్దేశంతో పనిచేయడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా ఈ చెత్త తొలగింపు పూర్తి చేసి రైతులందరికీ నీరు అందే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కైకవోలు గ్రామ శాఖ అధ్యక్షులు నూని దొరబాబు, పాఠం శెట్టి లక్ష్మణ్, గోలి సుబ్బారాయుడు, రావపాటి మురళీకృష్ణ, రాయుడు గోవిందరాజులు, చింతాకుల సత్యనారాయణ పుట్టా పాపారావు రైతులు పాల్గొన్నారు,

## పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



**శ్రీకాళహస్తి, జనవరి 10 (నిఘా న్యూస్):** సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిస్వార్ధ సేవకు నిదర్శనంగా నిలుస్తున్న సంఘ సేవకులు, ఆంధ్ర శ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మళ్లీ తన దాతృత్వాన్ని చాటారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో విధులు నిర్వహించే పారిశుధ్య మహిళ కార్మికులు 70 మందికి నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి దేవతలు మహావిష్ణువుని దర్శించుకునే పవిత్రమైన రోజు కోటి పుణ్యాలకు నెలవైన ముక్కోటి ఏకాదశి అని తెలిపారు. ఈ పర్వదినం నాడు పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన రోజు అందరం మన మన ఇళ్లకే పరిమితమయ్యామని గుర్తు చేశారు. కానీ పారిశుధ్య విభాగంలో పనిచేసే ఈ వీర మహిళలు ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా నిత్యం పని చేశారని తెలిపారు. వీరి పనితీరుతో ఆ కరోనాకే వణుకు పుట్టిందన్నారు. అటువంటి మహిళా తల్లులకు సేవ చేసుకునే భాగ్యం తనకు ఈ రకంగా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, తిరుమలరావు, ఉదయ్, అనిల్, శ్రీకాంత్, 18 వ వార్డు సచివాలయ సిబ్బంది, పసుపులేటి పురుషోత్తం,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**పెబ్బేరు, జనవరి 10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశిగా పిలువ బడేటువంటి విశేషమైనటువంటి శుక్రవారం రోజున పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల కిష్టారెడ్డిపేటలో గల కొలువుతీరినటువంటి అతి ప్రాచీనమైన 250 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# పిఏసియస్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

**శ్రీకాకుళం, జనవరి 10 (నిఘా న్యూస్):** పి.ఏ.సి.ఎస్.ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 2019 పి.ఆర్.సి అమలుచేయాలని, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకార సంఘ ఉద్యోగులకు మార్చి1,2019న జారీ చేసిన జి.ఓ.36 (హెచ్.ర్.పాలసీతో కూడిన) అమలు చేస్తామని జి.ఓ.విడుదల చేశారు,కానీ గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ జి.ఓ అమలు చేయలేదు. ఇప్పుడు జి.ఓ ఇచ్చిన ప్రభుత్వమే వచ్చిందని మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశపడి అధికారులకు సహకార శాఖామంత్రి అచ్చెన్నాయుడుకి పలు మార్లు విజ్ఞప్తి చేశాము. మంత్రి వెంటనే మీ హెచ్.ఆర్ పాలసీ, సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అలాగే సహకార శాఖ కమిషనర్ ఏ. బాబు మాత్రం కంప్యూటరీకరణలో భాగంగా డి.సి.టి.,ప్రి మైగ్రేషన్ చేయండి, మీ సమస్యలు పరిష్కరిస్తామనడంతో రాత్రనక,పగలనక ఆర్.సి.యస్ ఇచ్చిన టాస్కును రాష్ట్రమంతా




పూర్తిచేశామని,అయినప్పటికీ ఆర్.సి.యస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. గత్యంతరం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం చేయకపోతే నిరవధిక సమ్మె చేయుటకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వ వారించారు. హెచ్.ఆర్.పాలసీ తో కూడిన 36 జి.ఓ.రాష్ట్రమంతా అమలుచేయాలని, 2019,2024 పే రివిజన్ చేయాలని,62 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు పెంచాలని,2019 తరువాత సంఘాలలో జాయిన్ అయిన వారిని రెగ్యులర్ చేయాలని,గ్రాట్యూటీ 2 లక్షలు నుండి 20 లక్షలకు పెంచాలి,సహకార సంఘాలను ఇన్కమ్ టాక్స్ పరిధి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పేకల తేజేశ్వరరావు, ఏపి స్టేట్ పిఏసియస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబుచ్చిరంగనాథ్,జిల్లా అధ్యక్షులు లోలుగు మోహనరావు, ప్రధాన కార్యదర్శి బి.రామారావు, ఉప ప్రధాన కార్యదర్శి ఏ.పాపినాయుడు, కోశాధికారి కే.లక్ష్మీనారాయణ, కన్వీనర్ బి.సన్యాసిరావు, ఉపాధ్యక్షులు ఏ.జగదీష్, పిఎస్ఎన్.దాసు,కార్యదర్శి బి.జానకి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా 49 సంఘాల నుండి 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిసీసీబీ సిఈవో డి.వరప్రసాదరావు వినతి పత్రం అందజేశారు.

### చలి తీవ్రతతో అప్రమత్తం..

# శ్రీరామ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.ఆశ్రిత



**హైదరాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):** చలి తీవ్రత అధికమైంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి ప్రాథమిక దశలోనే వైద్య సేవలు పొందడం శ్రేయస్కరమని డాక్టర్ ఆశ్రిత వెల్లడించారు. నగరంలోని శ్రీరామ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశ్రిత వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించి, రోగులకు అవసరమగు, మాత్రలు ఔషధాలు అందించి ఆరోగ్యం విషయంలో వివరించి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 66 వేల మంది జనాభా ఉన్నారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, శ్రీరాంనగర్ క్లస్టర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డా. విజయ నిర్మల ఆధ్వర్యంలో వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. ప్రతి బుధవారం ఆరోగ్య కేంద్రంలో ఇమ్యునైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి బుధవారం, శనివారం ఆరోగ్య ఉప కేంద్రాలలో ఇమ్యునైజేషన్ కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య విషయంలో అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# గమ్యం విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు



**పెదపూడి, జనవరి 10 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ గమ్యం విద్యాసంస్థల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో ముందుగా ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. మధ్యాహ్నం గమ్యంలో గుమగుమలంటూ ఫుడ్ ఫెస్టివల్, సాయంత్రం గంగిరెద్దుల, హరిదాసు వేషధారణ, సరదా సరదాల కోడిపందాలు బోసి నవ్వుల చిన్నారులకు భోగి పళ్ళు, సంస్కృతి సాంప్రదాయాలకు తగినట్టు పంచికట్టు తెలుగుదనం ఉట్టిపడేలా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. అనంతరం భోగి మంటలు వేసి హరినామ సంకీర్తనతో సరదాగా చిందులు వేస్తూ గమ్యం ఆట స్థలాన్ని విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు ఉపాధ్యాయులు చూడడానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు గమ్యం విద్యాసంస్థల వల్ల ముందే వచ్చింది. సంక్రాంతి అంటూ గమ్యం విద్యాసంస్థల్లోని చిన్నారులకు రేగిపళ్ళు చిల్లరి డబ్బులు పువ్వుల రేకులతో ఆశీర్వదిస్తూ భోగి పండుగను, గంగిరెద్దులు, కోడిపందాలు హరిదాసు సంకీర్తనతో సంక్రాంతి, కనుమ పండుగను నిర్వహించారు. మామిడాడ గమ్యం విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు చూసేందుకు విద్యార్థులు తల్లిదండ్రులే కాకుండా పరిసర మండలాలలోని గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గమ్యం విద్యాసంస్థల అధినేత కర్రి శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమను వెన్నంటి ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



- **రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**
- **తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి శ్రేణుల నిరసన**

**మద్దూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భాజపా శ్రేణులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద సాగు చేసిన ప్రతి ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు 12 వేల రూపాయలు ఇవ్వడం ఏంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఎంతోమంది రైతులు రుణమాఫీ కాక వ్యవసాయ కార్యాలయం చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని వారు గుర్తు చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసిందని బిజెపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని మద్దూర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాఅధ్యక్షులు సుజాత, డికె భరత్, ప్రధాన కార్యదర్శి బర్ల రవికుమార్, శక్తి కేంద్రం ఇంచార్జ్ అండ్ కోశాధికారి రాఘవేంద్ర చారి, బూత్ అధ్యక్షులు సిపిరి హరీష్, ఊషప్ప యాదవ్, మాధవ్, లక్ష్మప్ప కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి

- **సమన్వయంతో పని చేసి సత్ఫలితాలు సాధించాలి**
- **మండల అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పలమనేరు, జనవరి 10 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి సూచించారు. పెద్ద పంజాణి ఎంపీడీవో కార్యాలయంలో శు క్రవారం ఆయన అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారి అధికారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి హామీ,ఉద్యాన శాఖ,గృహ నిర్మాణ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, వైద్య పశు వైద్య, విద్యాశాఖ అధికారులతో ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న భవనాలు,నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు, రెవిన్యూ సదస్సులలో అందిన అర్జీల ఆన్ లైన్ అంశం, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, లబ్ధిదారులకు గుర్తింపు, పెండింగ్ పనులు, బిల్లులు అదేవిధంగా సకాలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. అర్హులైన లబ్ధిదారులకు భవిష్యత్తులో ప్రతి పథకం పారదర్శకంగా అందెలా అధికారులు చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి దోహద పడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ ఇన్బనాధన్, ఎంపీపీ రెడ్డప్ప, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**పెబ్బేరు, జనవరి 10 (నిఘా న్యూస్):** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని స్వామివారికి ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులకు పండితులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి రాజు,మాజీ ఎంపీపీ ఆవుల కురుమూర్తి, యాపర్ల రాంరెడ్డి, తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేకువజామున కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెండు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని రైతులంతా పాడి పంటలతో వర్ధిల్లాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు.

## వినాయక్ నగర్ లో రక్తదాన శిబిరం

### ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్ష్యులు మోమిన్ బాషా, కాంగ్రెస్ సీను యర్ నాయకులు యూసఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శు క్రవారం మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి మైనంపల్లికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంపు,రక్త దాన శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం ద్వారా ప్రజలకు డాక్టర్లు కంటి పరీక్షలు, ఫుల్ బాడీ హెల్త్ చెకప్ నిర్వహించారని, అవసరమైన మందులు అందించామని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసఫ్ పేర్కొన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎ బ్లాక్ అద్యక్ష్యులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్ తో పాటు మైనంపల్లి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు



**వలిగొండ, జనవరి 10 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎఫ్ఎస్ సి ఎం యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదివారం రెండు రోజులు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎఫ్ ఎస్ సి ఏ యువజన సంఘం అధ్యక్షుడు కొండూరు బాలరాజు తెలిపారు. శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఆదివారం వాలీబాల్ క్రీడ పోటీలు నిర్వహించ బడునని ఆయన తెలిపారు. పోటీలో పాల్గొన్న వారు 9948640071ఫోన్ నెంబర్ల ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఎఫ్ ఎస్ సి ఐ యువజన సంఘం అధ్యక్షులు తెలిపారు.



ఇల్లందు మండల సదిమళ్ళ గ్రామపంచాయతీ మాజీ ఎంపీపీ మోకాళ్ళ వెంకటమ్మ తల్లి ఊకే ఈరమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈరమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము మండల అధ్యక్షులు పులి సైదులు మాజీ సర్పంచ్ కల్తి పద్మ మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్ పాయం కృష్ణ ప్రసాద్. మండల యువజన నాయకులు బండి ఆనంద్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ తాటి భిక్షం మహిళ నాయకురాలు భానోత్ శారద. స్వరూప తదితరులు పాల్గొన్నారు.

*-ఇల్లందు, జనవరి 10 (నిఘా న్యూస్):*

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల కళా ప్రదర్శన



**తూప్రాన్, జనవరి 10 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో బాల వికాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో కాలానుగుణంగా చిన్నపిల్లల ఎదుగుదలను సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్న పిల్లల నృత్యాలతో తదితర కళా ప్రదర్శన కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులైన తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ ముదిరాజ్, ఆర్డిఓ. జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డిలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భర్త మామిళ్ళ కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడీ టీచర్లు, వీక్షకులు పాల్గొని విజయవంతం చేశారు.



మున్సిపల్ కేంద్రం లోని సెయింట్ ఆగ్నేష్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా స్కూల్ కరస్పాండెంట్ ఆంటోనీ, ప్రిన్సిపాల్ హెచ్ఎం రాణి ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పసల ఆంథోని భోగి మంటను వెలిగించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ హెలెన్ రాణి పాలు పొంగించి కొత్త బియ్యం, బెల్లం తో పాయసాన్ని తయారు చేశారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

*-డోర్నకల్ జనవరి 10 (నిఘా న్యూస్):*

## తాండూరులో బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

### కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప



**తాండూరు, జనవరి 10 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప 31 మంది భర్తీ రోగులకు బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్ నరసింహ సాగర్, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

## కవాడిపల్లిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 10 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి కావాడిపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ముఖ ద్వారాన కొలువై దర్శనమిచ్చే స్వామి వారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కందాడి మోహన్ రెడ్డి(కేఎమ్ ఆర్), ఇరుగు చిత్తారి, రంగ జంగమయ్య గౌడ్, ఎడ్ల కృష్ణారెడ్డి, మెరుగు భాస్కర్ యాదవ్, సుర్వి వెంకటేష్ గౌడ్, బొడిగె సురేష్ గౌడ్, ఎర్రకోల రవి యాదవ్, కుంట శ్రీనివాస్, మూల నరేష్ గౌడ్, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేల గూడలో ఎమ్మెల్యే సబిత వైకుంఠ ఏకాదశి పూజలు

### వైకుంఠ ఏకాదశి జిల్లేల్ గూడ లోస్వామివారి దర్శనం వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది



**బాలాపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన స్వామివారి ఉత్తరద్వార దర్శనం పాపాలను పోగొట్టి వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లేల్ గూడ లోని స్వయంభూ శ్రీ మత్స్యావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మ ముహూర్తంలో నిర్వహించిన పూజానంతరం ఉత్తర ద్వారం గుండా స్వామివారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య, రాజేందర్ రెడ్డి, అనీల్ కుమార్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**పెబ్బేరు, జనవరి 10 (నిఘా న్యూస్):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగిన అండర్ 15, టీ 10 క్రికెట్ టోర్నీలో తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించిన వనపర్తి జిల్లా పెబ్బేరు ప్లేయర్స్ ఆటలో సత్తా చూపి మొదటి స్థానంలో నిలిచి విన్ అయ్యారు. టీమ్ లో తెలంగాణ నుంచి 11 మంది టోర్నీకి వెళ్లగా అందులో వనపర్తి జిల్లా పెబ్బేరు మోడల్ స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థులు కెప్టెన్ చరణ్,ప్లేయర్స్ సాక్షిక్, మహేశ్, భీష్మంత్, చందు, పరశురాముడు, అఫ్రోజ్, యోగేశ్వర్, ఫర్హాన్ రేహాన్, గణేశ్ లు ఆటలో చక్కటి ప్రతిభను కనబరిచి టీంను మొదటి స్థానంలో ఉంచారు. ఈ సందర్భంగా టీ 10 టెన్నిస్ క్రికెట్ ఆర్గనైజర్స్ ట్రోఫీ, మెడల్స్,సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. వారి వెంట పీడీ కమలాకర్, కోచ్ శంకర్, మనోహర్ ఉన్నారు. నేషనల్ లెవెల్లో విన్ అయినందుకు పాఠశాలప్రిన్సిపల్నరేష్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా విష్ణు సహస్ర నామ పారాయణం



**మల్కాజిగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవంలో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు.విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు. దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నాదర్ గుల్ రోడ్లను అభివృద్ధి చేయాలి

### మేయర్, కమీషనర్ లకు వినతి పత్రం



**బాలాపూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ కోటగడ్డ నుండి అంబేద్కర్ నగర్ రఘుహెూమ్స్ కాలనీ వరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారిన రోడ్డును అభివృద్ధి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో మేయర్ చిగురింత పారిజాత రెడ్డి, కమీషనర్ పీ. సరస్వతికి వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ రహదారిపై ఆర్టీసీ, పాఠశాలల బస్సులు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, గుంతలమయంగా మారిన రోడ్డుపై వాహనదారులు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంబేద్కర్ నగర్ లో ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో దానికి కొనసాగుంపుగా ఉన్న ఈ రోడ్డును కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంగారి అశోక్, నర్సింగ్, వెంకటేష్, అజయ్, తనీష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు




**ధర్మపురి, జనవరి 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు వంశీ మోహనా చార్యులు మాట్లాడుతూ మన పండుగలలో ఎంతో శాస్త్రీయత ఉందని సంక్రాంతి ముఖ్యంగా ఈ పండుగ రైతులు కొత్త పంట ఇంటికి వచ్చినందుకు చేసుకొనే పండుగ ఈ పండుగ మూడు రోజుల పండుగ దీనిలో మొదటి రోజు భోగి అని భోగి రోజు పిల్లలకు భోగి పండ్లు పోస్తారని,భోగి మంటలు పెడుతారు.రెండవ రోజు సంక్రాంతి సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజు మకర సంక్రాంతి అని ఇదే రోజు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభవుతుందన్నారు. సంక్రాంతి రోజు ముగ్గులు గొబ్బెమ్మలు,గంగిరెద్దులు హరిదాసులు ఇలా సంక్రాంతి జరుపుకుంటారన్నారు. మరుసటి రోజు కనుమ పండుగ ఇది పశువులను పూజించడం జరుగుతుందన్నారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ముగ్గులు వేసి, భోగి మంటలు వేస్తూ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ రచన, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనంపల్లి జన్మదినం వేడుకల్లో ఎమ్మెల్యే రోహిత్



**మల్కాజిగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఆర్ కే నగర్ సినీపోలీస్ వద్ద జి.ఎన్.వి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరైనారు. కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బికె శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, కన్నా, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శోభన్ ముదిరాజ్, యాదగిరి, శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సత్యమూర్తి, బ్రమయ్య, సత్యనారాయణ, రామ్ చందర్ కన్నెమల్ల నాగరాజు, పిట్టల నాగరాజు, ఆగమయ్య బాలరాజు యాదవ్, పీవీ సత్య నారాయణ, బల్ రాజ్ యాదవ్, అగమయ్యా, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.-



సంగారెడ్డి జిల్లాలో శుక్రవారం గమ్య నాయక్ తాండకు చెందిన గమ్య నాయక్ భార్య మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కుటుంబాని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అధైర్య పడద్దని నేనున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ నావబ్ పటేల్ హేమ్లు నాయక్ భూమయ్య గంగారం లక్ష్మణ్ మాంజా నర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

*-నిజాంపేట్, జనవరి 10 (నిఘా న్యూస్):*

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు



**ఏటూరు నాగారం, జనవరి 10 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు శుక్రవారం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులకు మెహందీ బ్రైడల్ ఆర్ట్ కాంపిటీషన్స్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి.రేణుక మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన విద్యార్థులందరూ ఈ ముగ్గుల పోటీలు, మెహందీ పోటీలలో పాల్గొని వారి కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా భారతదేశ మత సామరస్యాన్ని భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా,డి.నవీన్, ఎన్.ఎస్.ఎస్సమన్వయకర్త సిహెచ్.వెంకటయ్య, జ్యోతి, సంపత్, జీవ వేణి, రమేష్, మున్ని, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బొల్లె సునీల్



**వెంకటాపురం/నూగూరు, జనవరి 10 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన బొల్లె సునీల్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా భద్రాది కొత్తగూడెం జిల్లా రంగా కిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా బొల్లె సునీల్ మాట్లాడుతూ తనను జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రకటించిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులకు,సహకరించిన వెంకటాపురం మండల బిజెపి పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా జిల్లాలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా నెరేడ్ మెట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, యాప్రాల్ చంద్రశేఖర్, చాకో, ఇందిరా ప్రియదర్శిని, గోకుల్ చిత్ర, కుట్టి శ్రీను, రాఘవన్, చెన్నారెడ్డి, బాబు, యాది, మహేష్, ఆంద్రూస్, విజయలక్ష్మి, ప్రభ, అభిమానులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

*-మల్కాజిగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):*

## వరంగల్ మండల బిజెపి అధ్యక్షునిగా అర్జున్ గౌడ్



**వరంగల్, జనవరి 10 (నిఘా న్యూస్):** బిజెపి రాష్ట్ర ఎన్నికల అధికారి యేండల లక్ష్మి నారాయణ సిపారసుల మేరకు వరంగల్ జిల్లా బిజెపి నాయకుల సహకారంతో వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 37,38,41,42 డివిజన్ల ఖిలా వరంగల్ మండల అధ్యక్షులుగా తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవికి సహకరించిన నాయకులకు, ఎన్నుకున్న డివిజన్ అధ్యక్షులకు, బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు



**వేములవాడ, జనవరి 10 (నిఘా న్యూస్):** తెలంగాణలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి ప్రాతఃకాల పూజ నిర్వహించిన ఆలయ అర్చకులు ఉత్సవ మూర్తులను పల్లకి సేవలో ప్రతిష్టించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. తదుపరి రంగురంగుల పూలతో అలంకరించిన అంబారి సేవపై శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి దేవాలయంలో మూడు ప్రదక్షిణలు చేసిన అనంతరం రాజగోపురం గుండా స్వామివారు బయటకు రాగానే వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు శర్మ,రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో పాటు వేలాది భక్తులు పాల్గొన్నారు.

## మత్స్యగిరిలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



**వలిగొండ, జనవరి 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ప్రత్యేక పర్వదినం పురస్కరించుకొని వలిగొండ మండల తహశీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ ఎస్ఐ. యుగేందర్ గౌడ్ సకుటుంబ సమేతంగా సందర్శించి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు గుండు జగన్ మోహన్ రెడ్డి, అరూర్ వెంకటేష్, కొడితాల కరుణాకర్, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు



**బెల్లంకొండ, జనవరి 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో బెల్లంకొండ నాగిరెడ్డిపాలెం గ్రామాల మధ్య పర్వతంపై వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం లోముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త భూక్యా గోపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రాతః కాలమున స్వామి వారికీ సుప్రభాత సేవ, సహస్రనామ అర్చన చేసి స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేయటం జరింగిందన్నారు.భక్తులు తెల్లవారుజాము నుండి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు యువ కిశోరచార్యులు, ఆలయ ధర్మకర్త భూక్యా గోపాల్ నాయక్, బాలాజీ నాయక్ భక్తులు పాల్గొన్నారు.

## యాదవ భవన్ కు మంత్రి పార్థసారధి విరాళం



**తిరుపతి, జనవరి 10 (నిఘా న్యూస్):** రామతులసి కళ్యాణమండపం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవ భవన్ కు రాష్ట్ర మంత్రి పార్థసారధి రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బీసీ రాష్ట్ర ప్రధాన నాయకులు అన్నా రామచంద్రయ్య అన్నా అనితా యాదవ్, జగన్నాథం, శంకర్ యాదవ్,నూకానమ్మ లతో కలిసి యాదవ భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఈతమాకుల హేమంత్ యాదవ్,తులసి యాదవ్ , రామ చంద్రయాదవ్, రఫీ హిందుస్తానీ తదితరులు మంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. అందర్నీ మంత్రి పార్థసారథి పలకరించి,తిరుపతి తిరుమల శ్రీవారి దర్శనం టోకెన్ల క్యూలైన్ల వద్ద జరిగిన దుర్ఘటనపై విచారణ వ్యక్తం చేశారు.

# సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యాలు పదిలం

### పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి



**బెల్లంకొండ, జనవరి 10 (నిఘా న్యూస్):** ప్రకృతి వ్యవసాయ విధానములో పండించినటువంటి ఆహార ఉత్పత్తులు తినటం వల్ల మానవ జీవకోటికి ఆహ్లాదకరంగా ఉంటుందని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు హెల్త్ అండ్ న్యూట్రీషన్ లో భాగంగా ఎటువంటి రసాయనాలు లేకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన ఉత్పత్తులను గ్రామాల్లోని మహిళా సంఘాల ద్వారా సేకరించి, స్వయం సహాయక సంఘాల్లోని గర్భిణీ స్త్రీలు ,కిషోర్ బాలికలు, పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో పెరటి తోటలు పెంచి, కషాయాలను వాడటం ద్వారా మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు, మనం తినే ప్రతి ఒక్క పదార్థం కూడా ప్రకృతి వ్యవసాయ విధానంలో ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆమె తెలియపరిచారు. అనంతరం క్రోసూరు డివిజన్లోని ఐసిఆర్పిలతో మాట్లాడుతూ రబీలో పంట వేసే ప్రతి ఒక్క రైతును ప్రకృతి వ్యవసాయ విధానంలోకి మార్చేందుకు సిబ్బంది కృషి చేయాలని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతుల వివరాలను ఉరివి యాప్ లో నమోదు చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం టి ఎల్ పవన్ కుమార్, ప్రవీణ జయలక్ష్మి, అనంతలక్ష్మి, వీరమ్మ అంజలి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

### ముగ్గుల పోటీ విజేతలకు..

## మంత్రి పొంగులేటి సతీమణి బహుమతులు అందజేత



**కూసుమంచి, జనవరి 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# గోకులాలా షెడ్లు ప్రారంభం



**బెల్లంకొండ, జనవరి 10 (నిఘా న్యూస్):** చంద్రాజుపాలెం గ్రామంలో గోకులం షెడ్లను తెదేపా మండల బీసీ కన్వీనర్ గుంజ గంగారావు జిల్లా తెదేపా పార్లమెంట్ బిసి నెంబర్ ఓర్చు ఆనంద్ సంయుక్తంగా కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందన్నారు షెడ్ల నిర్మాణానికి రాయితీ ఇస్తూ ప్రభుత్వం రైతులకు అండగా ఉందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గోకులాల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ కోటమ్మ తెదేపా జిల్లా బిసి పార్లమెంట్ నెంబర్ ఓర్చు ఆనంద్ ఓర్చు రాంబాబు లక్ష్మయ్య కొండ తమ్మిశెట్టి వెంకట్రారాజు దయానందం ఏసుబాల ఫీల్డ్ అసిస్టెంట్ మహేంద్ర పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భువనగిరి నుండి ఉప్పల్ కు..

## ఆరు షటిల్ బస్సు సర్వీసులు ప్రారంభం



### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, జనవరి 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి గత నెలలో భువనగిరి బస్టాండ్ సందర్శించి ప్రయాణీకులతో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాక పోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని తెలియజేసారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ఆర్టిసి అధికారులతో మాట్లాడి ఆరు నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంబించారు. నూతన బస్సులు ప్రారంభం అయినందున ప్రయాణీకులు విద్యార్థులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.



తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ మల్లేశ్వర రాజేశ్వరి బీసీ కమిషనర్ వెనుకబడి తరగతుల చైర్మన్ జి.నిరంజన్ ను, రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగును కలసి రజకులను ధోబి అని పిలవకూడదని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాకలి/రజక/మడేల్ పదాలను కొనసాగించి రజక కులాల అస్థిత్వం కాపాడాలని వినతి పత్రం అందజేశారు.

*–హైదరాబాద్, జనవరి 10 (నిఘా న్యూస్):*

## అన్నమయ్య కాలనీ లో రోడ్డు పనులు ప్రారంభం



**నాగారం, జనవరి 10 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.18 లోని అన్నమయ్య కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులు 35 లక్షలతో చేపట్టుతున్న సి సి రోడ్డు నిర్మాణానికి చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు నూతన సి సి రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసరాలు తీర్చడం నాయకులు లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు, 19వ వార్డ్ కౌన్సిలర్ సూర్వి శ్రీనివాస్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బిజెపి అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్



**మేడ్చల్, జనవరి 10 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా మేడ్చల్ రూరర్ అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన కొంపల్లి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, గౌరరం జగన్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు పోచయ్య,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులకు, పెద్దలకు, మేడ్చల్ రూరర్ గ్రామాల భూత్ అధ్యక్షులకు, బూత్ ప్రధాన కార్యదర్శులకు, ప్రతి ఒక్క కార్యకర్తలకు తనపై నమ్మకం ఉంచి మేడ్చల్ మండల్ అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## గీతాంజలి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**మద్దూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రం లోని గీతాంజలి హై స్కూల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా వైష్ణవి, కలెక్టర్ గా మరియా అంజూమ్ డీఈఓగా శిల్ప ఎంఈఓ గా అక్షర గంగ హెచ్ఎంగా భాస్కర్ చాక చక్యంగా వ్యవహరించారు. వారికి ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, కరెస్పాండంట్ వెంకటయ్య బహుమతులను అందజేశారు. అలాగే మకర సంక్రాతి పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో విద్యార్థిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

- నిపుణ ఎన్జీఓ సమన్వయంతో ఎంప్లాయిమెంట్ సెల్
- నిరుద్యోగ నిర్మూలనకు కేంద్రం నాలుగు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపు
- నిరుద్యోగరహిత మల్కాజిగిరి పేరుతో పోస్టర్ ఆవిష్కరణ
- నిరుద్యోగంపై ఇంటింటా సర్వే ప్రారంభం
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజిగిరి, జనవరి 10, (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ ఎంపీ ఈటల రాజేందర్ తొమ్మిది అసెంబ్లీ నియోజక వర్గాలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సర్వే చేపట్టారు. ఎల్బీ నగర్, ఉప్పల్, మల్కాజగిరి, మేడ్చల్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో సర్వేకు ఆయన శ్రీకారం చుట్టారు. నిరుద్యోగ రహిత నియోజక వర్గాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని ఈటల ప్రకటించారు. ఇందుకోసం నిపుణ ఎన్జీఓ సమన్వయంతో ఎంప్లాయిమెంట్ సెల్ను ప్రారంభించారు.నిరుద్యోగరహిత మల్కాజిగిరి పేరుతో పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా షామీర్ పేట నివాసంలో ఆయన మాట్లాడారు. నా 25ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతినిత్యం ఎదుర్కొంటున్న సమస్య నిరుద్యోగ్య సమస్య. ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ చదువుకుంటున్నారు. కానీ అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం లేదు అన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సమస్య పరిష్కారానికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో పెట్టారు. ఈ యువతకు పని కల్పించాలి.

దేశ నిర్మాణంలో భాగస్వామ్యులను చేయాలని సంకల్పించారు. నేనుగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో, హుజూరాబాద్, గజ్వేల్ నియోజకవర్గాల్లో శుక్రవారం నుండి ఇంటింటికి సర్వే నిర్వహిస్తారు. ఎవరెవరు నిరుద్యోగులున్నారు. వారికి ఎలాంటి ఉద్యోగాలు కావాలి నివేదిక రూపొందిస్తారు. ప్రతి నెల వెయ్యికి తగ్గకుండా ఉద్యోగాలు కలిపించడమే ఈ సంస్థ లక్ష్యం. నియోజకవర్గంలో అనేక కంపెనీలు ఉన్నాయి వాటిల్లో ఉద్యోగాలు కల్పించదమే మా ఎజెండా అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు. నిరుద్యోగ రహిత పార్లమెంట్ నియోజకవర్గంగా తయారుచేయడమే నా లక్ష్యం అన్నారు. దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ కూడా పెడతాం. ఇక్కడే కాదు విదేశాల్లో కూడా నర్సులు, ఇతర టెక్నికల్ ఉద్యోగాలు కల్పించే ఏర్పాటు చేస్తున్నాం.

## జాతీయ ఫోటోగ్రఫీలో.. శరత్ బాబుకు అవార్డుల పంట





**వరంగల్, జనవరి 10 (నిఘా న్యూస్):** భారతీయ విద్యా భవన్ నేవీ ముంబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో వరంగల్ శంభునిపేట ప్రాంతానికి చెందిన వనం శరత్ బాబుకు రెండు విభాగాలలో మొదటి బహుమతికి ఎంపిక కావడం జరిగినది. పండుగ విభాగంలో, మ్యూజిక్ అండ్ క్లాసికల్ డాన్స్లలో ఈ అవార్డులకు ఎంపికైనారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది చిత్రాలలో రెండు విభాగాలలో మొదటి బహుమతులు వచ్చాయని నిర్వాహకులు మెయిల్ ద్వారా శరత్ బాబు కు తెలిపారు. జనవరి 19న ముంబయిలో జరిగే కార్యక్రమంలో అవార్డు, నగదు పురస్కారంను అందుకోనున్నారు. ఈ సందర్భంగా స్థానిక రంగశాయిపేట ప్రజలు బజ్జూరి మధుసూదన్, రావుల బాలరాజు, పోతు రమేశ్ బాబు, ఎలుగు ఉపేందర్, బజ్జూరీ ప్రభాకర్, బక్కి వేణు కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు గౌరవ అధ్యక్షులు బిట్ల సుధాకర్. బక్కి రంజిత్ మునుకుంట్ల చంద్రమౌళి అభినందనలు తెలిపారు.

## యూట్యూబర్ కు 20 ఏళ్లు జైలు శిక్ష



**విశాఖపట్నం, జనవరి 10 (నిఘా న్యూస్):** బాలికపై లైంగిక దాడి కేసులో తెలుగు యూట్యూబర్ భార్గవ్కు విశాఖ కోర్టు 20 ఏళ్లు జైలు శిక్ష విధించింది బాధితురాలికి నాలుగు లక్షల నష్టపరిహారం కూడా ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. కాగా భార్గవ్ ఫన్ బకెట్ పేరుతో వీడియోలు చేసి ఫేమస్ అయ్యారు. ఈ క్రమంలో తనతో నటించే బాలికపై అతడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేయగా శుక్రవారం కోర్టు విచారించింది.

# వేములవాడలో బాలిక కిడ్నాప్ కేసు

### ఆధునిక టెక్నాలజీ ఆధారంతో పాపను రక్షించిన పోలీసులు



**వేములవాడ, జనవరి 10 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన బాలిక కిడ్నాప్ కేసు సుఖాంతమైంది. బాలిక కిడ్నాప్ కేసు ఎలాంటి ఆధారాలు లేక పోయినా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సింగారపు మధు, లాస్య దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. లాస్యకు మతిస్థిమితం లేకపోవడంతో మధు కుటుంబానికి దూరంగా ఉంటూ వస్తున్నాడు. లాస్య తన కూతురు అద్విత(4)తో కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శ నానికి వచ్చింది. దర్శనం కోసం వచ్చిన మహబూబా బాద్కు చెందిన ముగ్గురు మహిళలతో చనువు ఏర్పడింది. ఐదు రోజులుగా ఆలయ ఆవరణలో నిద్ర చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో పాప తల్లి మతిస్థిమితం లేకపోవడం కారణంగా పాపను సరిగ్గా చూసుకోవడం లేదని గమనించిన ముగ్గురు మహిళలు లాస్యను నమ్మించి గత డిసెంబర్ 23వ తేదీన వారితో పాటు తీసుకువెళ్లారు. పాప అదృశ్యం కావడంతో తన మేనమామ పాలమూరు గంగస్వామి వేములవాడ టౌన్లో గత ఏడాది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ ఈ కేసును చాలెంజ్ గా తీసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆధ్వర్యంలో వేములవాడ సిఐ వీర ప్రసాద్, పోలీస్ సిబ్బందితో కలిసి, ఏడు స్పెషల్ టీంగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ. వేముల వాడ బస్టాండు రైల్వేస్టేషన్లో సిసి ఫుటేజ్ పరిశీలించి, మహబూబాబాద్ జిల్లాలోని ఓ గ్రామం లో పాప ఉన్నట్లు గుర్తించారు. ఆ గ్రామ ఉపసర్పంచ్ సహాయంతో నిందితులైన రామోజీ వెంకట నరసమ్మ, గంభీరపు అంజవ్వ, కూనపురి ఉప్పలమ్మ, నుండి పాపను కాపాడి ఆ ముగ్గురు మహిళను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు. బాలిక కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులను రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,అభినందించారు ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐలు వీరప్రసాద్,సదన్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరామర్శల పేరుతో... జగన్ శవ రాజకీయాలు తగదు

### జనసేననేత కిరణ్ రాయల్ డిమాండ్



**తిరుపతి, జనవరి 10 (నిఘా న్యూస్):** కూటమి పాలన పై కుట్రే ప్రధాన లక్ష్యంగా, ప్రజలు ఛీ, కొడితే పదకొండు సీట్లు కూడా రాని వైసిపి వ్యవస్థాపకులు జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ వైకుంఠ ఏకాదశి దర్శన క్యూ లైన్ల వద్ద తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలను, గాయపడిన వారిని పరామర్శించే క్రమంలో పద్మావతి మెడికల్ కాలేజీ మరియు రుయా ఆసుపత్రి వద్ద వైసిపి గుండాలతో శవ రాజకీయాలు చేయడం జగన్ కే సాధ్యమని జనసేన పార్టీ నేత కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మీడియా ముందు జనశ్రేణులు హేమకుమార్, కిషోర్, హేమంత్, పురుషోత్తం, సాయి దేవ్, మనోజ్, షరీఫ్, సాయి, బాలు తదితరులతో కలిసి కిరణ్ రాయల్ మాట్లాడుతూ దుర్ఘటనలో గాయపడిన వారిని పరామర్శించే. నెపంతో వైసిపి గుండాల జనసంద్రంతో, ఫోటోల పిచ్చితో రెచ్చిపోయిన ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ పై వెంటనే స్విమ్స్ డైరెక్టర్ రవి కుమార్ పోలీస్ కేసు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జన సైనికులు రంగంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో మా అధినేత పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవాలని చాలాసార్లు ప్రయత్నించారన్నారు. మేము జగన్ ను అడ్డుకోవాలనుకుంటే మంగళగిరిలో ఆయన హెలికాప్టర్ ఎగిరేదే కాదన్నారు. పోలీసు వ్యవస్థలో ఇంకా జగన్ వాసన పోలేదన్నారు. పరామర్స్ కు వచ్చి శవ రాజకీయాలు చేయటం జగన్ కే సాధ్యమన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇంకా మారలేదని గుర్తు చేశారు.

## సన్న వడ్లకు రాని రూ.500 బోనస్

- నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు రాకపోవడంతో రైతుల ఆందోళన
- బోనస్ డబ్బుల కోసం ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్న రైతులు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్



**మద్దూర్, జనవరి 10 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి పండించిన రైతులకు కొనుగోలు చేసిన ధాన్యనికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్ క్వింటాల్కు రూ.500లు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ ఒక ప్రకటలో కోరారు. సన్న రకాల వడ్లు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకున్న రైతులకు ఇరవై నాలుగు గంటల్లో జమ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతులు వడ్లు అమ్ముకుని నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలలో బోనస్ డబ్బులు జమ కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కోసం మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు మాత్రం అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని ఆయన అన్నారు. రైతు రుణ మాఫీ సాంకేతిక కారణాల వల్ల చాల మంది రైతులకు ఇప్పటి వరకు రుణ మాఫీ కాలేదని అన్నారు. వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు వెంటనే ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలసి మండల కేంద్రాల్లో మరియు జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి విషయంపై మండల అధికారి ఏపిఎం నారాయణను వివరణ కోరగా స్టేట్ నుంచి సన్న వడ్లకు రావలసిన బోనస్ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు.

## 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం




### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ

**వికారాబాద్, జనవరి10 (నిఘా న్యూస్):** 2027నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా కుష్టు వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన, జిల్లా కుష్టు వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కుష్టు వ్యాధి నివారణ నోడల్ అధికారులతో, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. లెప్రెసి సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ అధికారి కామేశ్వర్ రావు, సంబంధిత అధికారి నరసింహస్వామి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కుష్టు వ్యాధిగ్రస్తుల ఆరోగ్య వివరాలను, పేర్లను ఆన్లైన్లో నమోదు చేయుటకు నూతనంగా ప్రవేశపెట్టిన నికుష్ట్ యాప్ను అనుసరించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా కుష్టువ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాలకు పర్యటించి ప్రతినెల 20ఇండ్లను సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని డాక్టర్లతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 78మంది కుష్టు వ్యాధిగ్రస్తులు నాణ్యమైన వైద్య చికిత్స పొందుతున్నారని వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తలు పర్యటించినప్పుడు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రామ నామ తలంబ్రాలకు అంకురార్పణ



**పెదపూడి, జనవరి 10 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు వ్యాయామ దర్శకుడు ద్వారంపూడి యువరాజారెడ్డి శ్రీరామనవమి సందర్భంగా గొల్లల మామిడాడలో జరిగే శ్రీ కోదండ రామ చంద్రమూర్తి వారి కళ్యాణం మహోత్సవాలకు రామనామ లికిత కళ్యాణ తలంబ్రాలను సిద్ధం చేయడానికి ప్రతి సంవత్సరం లాగానే ముక్కోటి ఏకాదశి పర్వదినము న పూజా కార్యక్రమాల అనంతరం బియ్యపు గింజలపై రామ నామాన్ని ఎటువంటి సూక్ష్మ పరికరము లేకుండా మార్కర్ పెన్ సహాయముతో లిఖించి అంకురార్పణ చేశారు. గత 15 సంవత్సరాలుగా ఈ రామ నామ లికిత మహా యజ్ఞాన్ని రాముని కృపతో చేస్తున్నట్లు యువరాజా రెడ్డి తెలిపారు. ఇప్పటినుండి శ్రీరామ నవమి వరకు ఉదయం సాయంత్రం పూజ అనంతరం భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామాన్ని బియ్యపు గింజలపై రాసి కళ్యాణంలో తలంబ్రాలుగా సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని యువరాజా రెడ్డి తెలిపారు. 10116 బియ్యపు గింజలతో ప్రారంభించిన ఈ మహా యజ్ఞం ఇప్పటివరకు ఏడు లక్షల పై బడి రాయడం జరిగిందని ఈ సంవత్సరం మూడవసారి లక్ష బియ్యపు గింజలపై రాయడానికి సంకల్పించినట్లు ఆయన తెలిపారు. ఆదర్శమూర్తి అయిన శ్రీరామచంద్రుడి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ మహా యజ్ఞాన్ని ప్రతి సంవత్సరం చేస్తున్నట్లు రాజారెడ్డి తెలిపారు.

## 50 ఏళ్ల క్రితం... దళితులకు ఇచ్చిన భూముల్లో సోలార్ ప్లాంట్


- 1974లో ఇచ్చిన భూముల్లో నేటికీ వ్యవసాయం
- 40 మందికి పట్టాలు ఇచ్చిన అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వం
- తమ భూముల జోలికి రావద్దని అధికారులకు వినతిపత్రం



**నారాయణపేట, జనవరి 10 (నిఘా న్యూస్):** నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 17లో 57 ఎకరాల 28గుంటల భూమి ఉంది. 1974లో ఇందిరమ్మ ప్రభుత్వం దళితులకు, 40మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది అప్పటినుండి 50 సంవత్సరాలుగా ఈ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు, ఇప్పటికీ కంది పత్తి వరి పంటలను వేసి ఉన్నారు ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ ఆర్డీవో, భూమి దగ్గర వెళ్లి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటన చేశారు. ఈ ప్రకటనను వెంటనే విరమించుకొని దళితుల భూమి జోలికి అధికారులు రావద్దని కలెక్టర్ ఆఫీసులో ఏవోకి ఆర్డీవో, డిప్యూటీ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, టియుసిఐ జిల్లా కార్యదర్శి బి.నరసింహ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు టి మాధవ్, డి.కథలప్ప పివైఎల్ జిల్లా నాయకులు బాలు, రైతులు అంగడి హనుమంతు బల్ల, కిష్టప్ప బొక్క వెంకటేష్ గోవిందమ్మ, రాజు విక్రం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో సంఘం సభ్యత్వం నమోదు ప్రారంభం

### ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో టీఎన్జీవో నేతల భరోసాలు



**ఉప్పల్, జనవరి 10(నిఘా న్యూస్):** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా (టీఎన్జీవో) ఉప్పల్ ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగుల సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని, సంఘం లక్ష్యాలను పూర్ణంగా అనుసరించేందుకు తమ అంగీకారం ప్రకటించారు. ఈ ప్రచారాన్ని ఉద్యోగుల జే ఏ సి చైర్మన్, జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షులు శామ్యూల్ పాల్, కార్యదర్శి భారత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సభ్యత్వం పొందడం వల్ల వచ్చే ప్రయోజనాలు, సమస్యలపై చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది, అధ్యక్షుడు, కార్యదర్శికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సంఘం పని చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల అభ్యర్థనలు, సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులందరూ సంఘంలో చేరి, సంఘం బలాన్ని పెంచడంలో భాగస్వాములుగా ఉండాలని అభ్యర్థించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com